## 10

# దీనమనస్సు అను వస్త్రమును ధరించుకొనుడి (1 పేతురు 5:1-14)

సరియైన పదమును ఉపయోగించుటకును, దాదాపు సరియైన పదమును ఉపయోగించుటకును మధ్య వ్యత్యాసము ఉరుములమెరుపుకు, మెరిసే దీపం పురుగుకు గల వ్యత్యాసం వంటిది అని చెప్పబడింది. పేతురు వ్రాసిన మొదటి పత్రిక ఉరుముల మెరుపును స్థిరపరచుచున్నది. 5వ అధ్యాయములో ఒక విధ్యర్థకం తరువాత మరొక విధ్యర్థకం క్రమమైన విధానములో వెంబడిస్తాయి: "మందను కాయుడి!"; "పరిచారము చేయుడి!"; "విధేయులైయుండుడి!"; "దీనమనస్కులైయుండుడి!"; "మీ చింత యావత్తు ఆయన మీదవేయుడి!"; "నిబ్బరమైన బుద్ధికలవారైయుండుడి!"; "మెలకువగా ఉండుడి!"; "ఎదిరించుడి!"; "స్థిరులైయుండుడి!"; విధ్యర్థకముల మధ్య స్తుతి మరియు ఆదరణ మాటలు విస్తరించాయి.

పన్నెండు మందిలో ఒకరి నుండి పేతురు పత్రిక చదువువారు ఆశించిన మరియు కోరుకున్న ఒక విధమైన సలహాను మరియు మార్గదర్శకత్వమును పేతురు వారికి అందించెను – వాస్తవానికి, ముగ్గురిలో ఒకరు ప్రభువు చుట్టూ ఉన్నవారిలో దగ్గరగా ఉన్నవాడు. చివరి అధ్యాయములో పేతురు తన సహశిష్యులను శ్రద్ధ మరియు పట్టుదల కలిగియుండుటకై పిలుపునిచ్చెను. పెద్దలకును మరియు యౌవ్వనులకును కొన్ని ప్రత్యేకమైన మార్గదర్శకత్వపు మాటలను అందించెను.

### తోటి పెద్దలకు అభ్యర్థన (5:1-4)

దేవుని యందలి విశ్వసనీయతలో సమాజంలో పాల్గొనుటయు చేర్చబడిందని పాత క్రొత్త నిబంధనలు తెలుపుతున్నాయి. పాత నిబంధన గ్రంథములో సంఘము ఇశ్రాయేలు దేశము; క్రొత్త నిబంధన గ్రంథములో అది క్రీస్తు సంఘము. గ్రీకు-రోమా ప్రపంచములో ఒక సువార్తికుడు ఒక పట్టణములోకి మొదట మారుమనస్సు పొందిన వారిని క్రీస్తువద్దకు నడిపించినప్పుడు, అతడు చేయవలసియున్న పనిలో తన వంతును చేసియున్నాడు. పౌలు తీతుకు, "నీవు లోపముగా ఉన్నవాటిని దిద్దుము" అని చెప్పెను (తీతుకు 1:5).

సంఘము కూడుకొనుటకు మరియు కలిసి పనిచేయ ప్రారంభించిన కొంతకాలము తరువాత, పరిణితి చెందిన క్రైస్తవ పురుషులను సంఘమును విచారణ చేయుటకు మరియు మార్గము చూపుటకు పెద్దలుగా ఎన్నుకొనవలసినదైయున్నది. పౌలు మరియు బర్నబాలు వారి మొదటి సువార్త యాత్రలో ఏర్పరచిన సంఘములో పెద్దలను నియమించినట్టు చెప్ప బడింది (అపొస్తలుల కార్యములు 14:23), మరియు పౌలు తిమోతికిని, తీతుకును పెద్దలుగా సేవచేయదలచిన పురుషులకు ఉండవలసిన లక్షణములను గూర్చి సూచనలిచ్చెను.

"పెద్ద" అను పదమునకు ఇశ్రాయేలీయులలో గొప్ప వారసత్వ హక్కు ఉంది. ధర్మశాస్త్రపు

పుస్తకములలో మోషే మరల మరల "ఇశ్రాయేలు పెద్దలను" సలహాలు, సహకారము కొరకు పిలిచెను. కానానులో స్థిరపడిన తరువాత "పట్టణపెద్దలు" అను వాక్యభాగము తరుచు వాడుకలో ఉండేది. అన్ని విషయములలో నిరూపించుకున్న పెద్దవయస్సు గలవారే పెద్దలు. వారు మంచి కుటుంబాలలో పెరిగి, యోగ్యతకును మరియు దైవభక్తికిని మాదిరిగా ఉన్నవారు అలాగే సంఘములో కూడా పేరుపొందినవారు. పెద్దగాయుండుట అనగా గౌరవము, సన్మానము, మరియు బాధ్యత గల పదవిలో సేవచేయుట.

వాస్తవానికి క్రొత్త నిబంధనలో అధికారిక పని నిమిత్తము ఉపయోగించిన మూడు బిరుదులలో "పెద్దలు" అనేది ఒకటి. యిది సంఘములో ఆత్మీయ నాయకులుగా సేవలందించు అధికారులకు వాడబడింది. "పై విచారణ చేయువారు" లేక "బిషప్" అని KJV తర్జుమా చేసినది కూడ పెద్దలుగా సేవలందించు వారికే ఉపయోగించిన మరొక బిరుదు. "పాస్టర్" అనే పదము, బహుశ క్రొత్త నిబంధన సంఘ ఆత్మీయ నాయకులకు ఉపయోగించు మనోహరమైన పదము. గ్రీకు పదమును "కాపరులు" అని బాగుగా తర్జుమా చేశారు. పేతురు 5:1, 2లో అన్నింటిని ఉపయోగించెను. ఆయన పెద్దలకు మందను కాయుడని, దానిని విచారణ చేయుడని చెప్పెను. మనము గమనించవలసినది ఏమనగా క్రొత్త నిబంధన ఎప్పుడు "పెద్ద" అనే పదము ఉపయోగించినప్పటికిని బహువచనములో ఉపయోగించెను.

పెద్దలు – పై విచారణ చేయువారు లేదా సంఘ కాపరులు – వీరిని సువార్తికులతో కలవరపరచకూడదు. సువార్తికుడు అనగా చాటించువాడు, సువార్తను ప్రకటించువాడు. ఆయనకు కొంతకాలము లేదా ఎక్కువ కాలము యిచ్చియుండవచ్చును, కానీ ఆయన పని సువార్తను ప్రకటించడము, సంఘముపై విచారణ చేయుటకాదు. ఆయన సువార్తికుడిగా బాధ్యతలు వహించినందున ఆయన పాస్టర్ కాదు. పేతురు 5:1–4లో చిన్న ఆసియాలోని సంఘములోని కాపరులను, ఆత్మీయ నాయకులను ఉద్దేశించి వ్రాసెను. సంఘము సామర్థ్యముగల, సంసిద్ధతగల నాయకులను ప్రత్యేకముగా సంక్షోభ సమయమందు కలిగియుండుటయందు గల ప్రాముఖ్యతను అపొస్తలుడు ఎరుగును.

పేతురు తన్నుతాను పెద్దలకు వారితో పాటు బాధ్యతలు మరియు కార్యనిర్వాహణ పంచుకొనిన వారిలో ఒకడుగా పరిచయం చేసుకొనెను. బహుశ అపొస్తలుడు యెరుషలేమునందున్న సంఘమునందు పెద్దలతో ఉండియుంటాడు. రోమా లేదా వేరే ప్రాంతములోని సంఘపెద్దగా పరిచర్యచేసియుండవచ్చు. క్రొత్త నిబంధనయందు ఎక్కువగా సంఘపెద్దల గూర్చి ప్రస్తావించ లేదు. పేతురు ఒక ప్రత్యేకమైన సంఘమునకు, ఏ సంఘమో చెప్పనప్పటికి, తన్నుతాను పెద్దగా పిలుచుకొనెను.

పేతురు ఒక తోటి పెద్ద, కానీ సంబోధించిన ఆ పెద్దలవలే కాకుండా, తాను ప్రభువు యొక్క శ్రమలకు సాక్షి కూడ, ఆయన వారిలో సమానుడే కానీ అంతకంటే ఎక్కువ. క్రీస్తు శ్రమలకు ఆయన సాక్షియైయుండుట, తను సంఘ పెద్దగాయే కాకుండా, క్రీస్తు యొక్క అపొస్తలుడుగా గుర్తు చేయుచున్నది (అపొస్తలుల కార్యములు 1:21, 22). ప్రభువు యొక్క రాకడ పేతురు మనస్సు నుండి ఎప్పుడూ దూరమైననది కాదు. వారితోపాటు "బయలుపరచబడపోవు మహిమను పంచుకొనుటయే" (5:1) ఆయన యొక్క గొప్ప నిరీక్షణ. దానికొరకే అనేకమైన హెచ్చరికలను యిచ్చాడు.

**మందను కాయుడి**

5:2లోని KJV తర్జుమాయైన "మందను మేపు" అనునది అతి నిర్బంధమైనది. ఒక కాపరి మందను మేపుటయే కాక యింకా ఎక్కువ చేయును. ఆయన వారి సహచరుడు, రక్షించువాడు, మార్గదర్శి. ఇశ్రాయేలు ప్రజల మధ్య కాపరి అనువాడు ఆదర్శనీయుడు. బహుశ అమెరికా వారికి "కౌబాయ్" అనువారు మాదిరి. అతడు తన గొర్రెలకు తనకుతాను చెల్లించుకొను, దయకలిగిన నాయకుడు మరియు తన గొర్రెలకు మార్గదర్శి. ప్రవక్తలు దేవునితో ఇశ్రాయేలు వారి సంబంధమును వర్ణించుటకు వారు కాపరి అనుపదము కంటే మేలైన సాదృశ్య పదమును కనుగొనలేకపోయిరి. క్రిందనున్న యెషయా మాటలలో మనము కొందరు పెద్దలు తమ పనిలో అలవర్చుకోవలసిన విషయాలను గమనించగలము: "గొర్రెల కాపరివలె ఆయన తన మందను మేపును, తన బాహువుతో గొర్రెపిల్లలను కూర్చి రొమ్మున ఆనించుకొని మోయును; పాలిచ్చు వాటిని ఆయన మెల్లగా నడిపించును" (యెషయా 40:11). ఇలాంటి పూర్వ దృశ్యముతో పేతురు సంఘ కాపరులను ప్రోత్సహించెను.

**పై విచారణ చేయుటను సాధనచేయుడి**

పాస్టర్ లేదా కాపరి అనునవి వాటి నిర్వచనాన్ని ఇశ్రాయేలు దేశము యొక్క అనుభవములో కనుగొనునట్లు, "పై విచారణ చేయువాడు" అను పదము గ్రీకు వాడుక భాషా ప్రపంచము నుండి దాని అర్థాన్ని రాబట్టియున్నది. గ్రీకుల మధ్య "ఎపిస్కోపస్" (పై విచారణ చేయువారుగా తర్జుమా చేయబడిన) అనే పదము సంస్థలలో అనేక బాధ్యతలను, మతస్వభావము గలవాటికి కూడ బాధ్యతలను స్థిరపరచుకున్న అధికారిని సూచించుటకు వాడబడింది. పై విచారణ చేయువారి పని ఏమనగా పనిపై విచారణ చేయుట లేదా రక్షకుడుగా ఉండుట. చివరి మొదటి శతాబ్దములోని క్లైమంట్ ఆఫ్ రోమ్ కొరింథీలోని సంఘమునకు వ్రాసిన లేఖలో, "ఆత్మల సృష్టికర్త మరియు సంరక్షకుడని" దేవునిని వివరించెను. పేతురు యేసును "మీ ఆత్మల కాపరి [*episkopos*] మరియు అధ్యక్షుడు" అని పిలిచెను (2:25). పై విచారణ చేయువారుగా సంఘపెద్దలు వారికి అప్పగించబడిన ఆత్మలను సంరక్షించి కాచెడివారు. అట్టిది వారు సంఘము యొక్క బోధ మరియు అభ్యాసములపై విచారణ చేయుట ద్వారా చేయుదురు. కాబట్టి ఏదైతే చెప్పబడిందో లేదా చేయబడిందో అది దేవుని మహిమకై చేయుదురు.

**మాదిరులుగా ఉండుడి**

పేతురు 5:3లో తన హెచ్చరికలను కొనసాగిస్తూ, మూడు ఋణాత్మక విషయాలలో మందకు మాదిరిగా ఉండవలెనని చెప్పెను. యీ కారణములను బట్టి ఎవడును పెద్దగా సేవ చేయరాదు (1) ఆ పనిలోనికి బలవంతముగా ప్రవేశించరాదు లేక (2) వ్యక్తిగతమైన లాభము చేకూర్చుతుందని కాదు (3) అతడు తోటి క్రైస్తవులపై అధికారమును ఆశించిన దానిని బట్టి కాదు. సంఘపెద్ద అతని తలాంతుల మొత్తమును ప్రభువునకు లోబరచవలెను. అతడు నాయక స్థానములో ఉన్నందువలనను ఆ పెద్ద తన మాటలలోను, చేయు పనులలోనూ జాగ్రత్త వహించి ఇతరులకు ఆదర్శముగా ఉండవలెను.

ఒక మనిషి తాను సంఘపెద్దగా ఎందుకు ఉండవలెనని చూచును? అదనపు భారము

తీసుకొనకుండా ప్రతి క్రైస్తవునికి చాలినంత పని మరియు బాధ్యతలు లేవా? పేతురు దీనికి సమాధానమిస్తూ మొట్టమొదటిగా, ఒక పెద్దగా పరిచర్యచేయు సామర్థ్యము కలిగియుంటే, అట్టి సమర్థత 4:10లో వివరించబడింది: "దేవుని నానావిధమైన కృప విషయమై మంచి గృహనిర్వాహకులైయుండి, ఒక్కొక్కడు కృపావరము పొందినకొలది యొకనికొకడు ఉపచారము చేయుడి." రెండవది, "వాడబారని కిరీటము" నమ్మకముగా సేవచేయువారికి కాచుకొని ఉంది (5:4).

కొన్నిసార్లు గ్రీకుపదాలు "కిరీటము" (క్రౌన్) అనుపదము వెనుకే దాగియుండును. కొందరి అర్థం పాలకుడి కిరీటము మకుటం. మరికొందరి అర్థం, గెలుపొందిన విజేత హారము. ఒక క్రీడాకారుడు తన క్రీడలో గెలిచినట్టు. యిక్కడ రెండవ పదము ఉపయోగించ బడింది. ఒక క్రీడాకారుడు కిరీటము పొందినప్పుడు, అది గొప్ప మహిమ, కాని అట్టి కిరీటము కేవలము ఆకులచే చేయబడినది. అది త్వరగా వాడిపోయి రంగుమారును. ప్రధాన కాపరి ప్రత్యక్షమగునప్పుడు తన విశ్వాసులైన సేవకులకు యిచ్చెడి మహిమ అట్టిది కాదు. కాపరిగా పనిచేయుట ఒక ప్రత్యేక ఉద్దేశములో ఐక్యతను మరియు ప్రధాన కాపరితోనే గమ్యమును పంచుకొనుట.

## చింతయావత్తు ప్రభువు మీదవేయుటకు అభ్యర్థన (5:5-7)

ప్రభావ వంతులైన నాయకులు మంచి అనుచరులను కలిగి ఉండవలెను. పెద్దలు, తాము సేవలందిస్తున్న వారికి తమయందుగల మంచి ఆదరణవలననే తమ నాయకత్వమును నిలుపుకుందురు. వారు విపణి వీధిలోని నాయకులవంటి అధికారమును కలిగిన వారుకాదు. వారు ఇతరులకు జీతములిచ్చు చెక్కులపై అధికారమును కలిగినవారు కాబట్టి ఇతరులను నియంత్రిస్తారు. లేదా వారు బలమును చూపు సైనికాధికారుల వంటి వారు కాదు. క్రైస్తవులు స్వయముగా ఎవరినైతే నాయకునిగా స్వీకరిస్తారో, వారిని తమకు తాముగా అనుసరించవలెను. అందుకే పేతురు పెద్దలకు హెచ్చరికలను కావిస్తూ, అదే సమయమున యువకులకు సలహాలనిచ్చెను.

యువ క్రైస్తవులు మనఃపూర్వకముగా ఆత్మీయంగా సంఘముపై విచారణ చేయువారికి లోబడుడి అని పేతురు చెప్పెను. చాలా సందర్భాలలో విధేయత ఒక అనానుకూల స్థితిని లేదా బలహీనతను సూచిస్తుంది, కానీ మనఃపూర్వకముగా విధేయులైతే అటువంటిది ఉండదు. పెద్దలు అవశ్యముగా తమ బాధ్యతలు ఒప్పుకొనుట కంటే యువకులు అవశ్యముగా తమ విధేయతను చూపని వారైయున్నారు. "దేవుని నానావిధమైన కృప విషయమై మంచి" గృహనిర్వాహకులవలె అందరు తమకివ్వబడిన వేరువేరు వరములను ప్రదర్శించాలి (4:10).

మంచి అనుచరుడుగా ఉండకోరుకొనువానికి కొంత వినయము కావాలి. పేతురు తన సమకాలీన యువతరమునకు దీనత్వమును ధరించుకొని మిమ్మును అలంకరించుకొనుడని చెప్పెను. "ధరించుకొని మిమ్మును అలంకరించుకొనుడి" అని తర్జుమా చేయబడిన గ్రీకుపదం క్రొత్త నిబంధనయందు యిక్కడ మాత్రమే కనిపిస్తుంది. మరియు మతరహిత రచనలలో కొన్నిసార్లు కనిపిస్తుంది. యిది శరీరమును కట్టుటకు ఉపయోగించిన ఒక విధమైన వస్త్రమును సూచిస్తుంది. ఒక నీచమైన బానిస తనకు దగ్గరగా వస్త్రము కట్టుకొను భావన

అని కొందరు ఊహించారు. కావున పేతురు తన పత్రిక చదువువారిని అతి తక్కువగానైనా చేయగలిగినంత సంఘమునకు శ్రేయస్సు కలుగులాగున సేవచేయమని బలవంతపెట్టెను. ధనవంతులైన ప్రజలచే ధరించబడు ఖరీదైన వస్త్రములు శరీరమును ఒక చోటికి చేర్చి ముడివేయునని వాదించిరి; అటువలెనే అపొస్తలులు దీనమనస్సు ధరించుకొనినప్పుడు వారు దేవుని యెదుట ఎంత మహిమకరమైన వస్త్రములు ధరించుకొందురు అని తన పత్రిక చదువు వారికి చెప్పుచున్నాడు.

రెండు ఆలోచనలను తెలియపరచుట పేతురు యొక్క మాటలోని ఉద్దేశము కాదు అనుట దాదాపు వాస్తవము. కానీ వాటిలో మనము పేతురు మాటలద్వారా లబ్ధిపొందుటకు ఒకదానిని ఎంచుకొనుట అనునది అంతగా అనివార్యంకాదు. వాస్తవానికి దీనమనస్కుడు తన సేవ గుర్తించినప్పటికి, గుర్తించనప్పటికి ప్రభువుకును మరియు ఆయన ప్రజలకును సేవచేయు మార్గముల కొరకు చూచుట అనునది ఆయన వ్యక్తిత్వ లక్షణము. అటువంటి గుణము “దేవుని దృష్టికి మిగుల విలువగలది” (3:4). ఈ కారణాలన్నింటిచేత, “అపహాసకులను ఆయన అపహసించును, దీనుల యెడల ఆయన దయచూపును” అనే సామెతలు 3:34లోని మాటలు అన్వయించును.

పాత మరియు క్రొత్త నిబంధనలలో పట్టువిడువకుండా, కొనసాగు ఆలోచనలలో ఒకటేమనగా, దేవుడు బలవంతులను అణగద్రొక్కి, బలహీనులను లేవనెత్తును అనునది. హన్నా యొక్క అందమైన మహిమ కీర్తనలో: “యెహోవా దారిద్ర్యమును ఐశ్వర్యమును కలుగజేయువాడు, క్రుంగజేయువాడును, లేవనెత్తువాడును ఆయనే. దరిద్రులను అధికారులతో కూర్చుండ బెట్టుటకును మహిమగల సింహాసనమును స్వతంత్రింపజేయుటకును వారిని మంటిలో నుండి యెత్తువాడు ఆయనే ...” (1 సమూయేలు 2:7, 8) అను మాటలు కూడా చేర్చబడియున్నాయి. మరియ మాటలు కూడ అట్లే ఉండినవి: “సింహాసనములనుండి బలవంతులను పడద్రోసి దీనులనెక్కించెను. ఆకలిగొనిన వారిని మంచి పదార్థములతో సంతృప్తిపరచి ధనవంతులను వట్టిచేతులతో పంపివేయును” (లూకా 1:52, 53). మూడుమార్లు యేసు ఇలా చెప్పెను, “తన్నుతాను హెచ్చించుకొనువాడు తగ్గింపబడును; తన్నుతాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడును” (మత్తయి 23:12; లూకా 14:11; 18:14). పేతురు మరియు యాకోబు యిద్దరు క్రైస్తవులను దేవుని బలిష్ఠమైన హస్తము క్రింద దీనమనస్కులైయుండుడి అని విజ్ఞప్తిచేసి మరియు వారిని దేవుడు హెచ్చించునని వాగ్దానము చేసెను (పోల్చు యాకోబు 4:10) దేవుని యెదుట మీకు మీరు దీనమనస్కులై మీ చింత యావత్తు ఆయన మీద వేయుట క్షేమకరము, ఎందుకంటే ఆయన ఎల్లప్పుడు మీ ఎడల శ్రద్ధ కలిగియుండును.

## సహోదరులతో నిలిచియుండుటకు అభ్యర్థన (5:8–11)

పేతురు మూడవమారు, తన పత్రిక చదువువారికి నిబ్బరమైన బుద్ధిగలవారై యుండుడని చెప్పెను (1:13; 4:7లు చూడు) స్వయంనియంత్రణ మరియు జాగరూకత చాలా అవశ్యకమైనవి. ఎందుకంటే, క్రైస్తవులు ఒక గొప్ప శత్రువును కలిగియున్నారు. అపవాది, గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని లోకములో వెదుకుచూ తిరుగుచున్నాడు. రోమా ప్రాంతీయ ప్రభుత్వము దెయ్యపు వ్యక్తిత్వము కలిగియుండినది అని పేతురు అర్థము

చేసుకొనెను. పేతురు ముందుగా ఉదహరించిన (1:6, 7; 4:12 చూడు) "అగ్నివంటి పరీక్షల" వెనుక రోమాసామ్రాజ్యం ఉన్నది. యిది భక్తిగల క్రైస్తవులకు భయము కలిగించిన శక్తి.

యాకోబు 4:7లో ప్రభువు యొక్క సహోదరుడు, "అపవాదిని ఎదిరించుడి, అప్పుడువాడు మీ యొద్దనుండి పారిపోవును" అని చెప్పెను. పేతురు కూడ అపవాదిని ఎదిరించుడి అని చెప్పెను. కానీ పత్రికలో ఎల్లప్పుడూ కనిపించెడి ఆ ఎదురింపును శ్రమలతో ముడిపెట్టెను. యితరులను ఎదిరించుటలో, సహవాసములోని దేవుని ప్రజలు శక్తి కనుగొందురు. ఇతరులు మనపై ఆధారపడుచున్నారనే ఆలోచన తరుచూ మేలైనది చేయుటకు ప్రోత్సహించును. ఈ మధ్యకాలములో నేను ఒక సహోదరుడు చెప్పగా యిలా విన్నాను, "చాలాసార్లు నేను చెడు చేయుటకు వచ్చిన శోధనను సంఘము యొక్క మంచి ప్రజలు నా వద్దనుండి మేలైనది ఆశించువారున్నారనే ఒక చిన్న ఆలోచనతో ఎదిరించి జయించాను." తోటి క్రైస్తవుల సహవాసము మరియు సహకారము అనునది మేలైనది చేయుటకు మంచి ప్రోత్సాహమును మరియు అంతే సర్వసమానంగా పాపమునకు నిరోధకము.

పేతురు తన పత్రిక యొక్క ముగింపునకు చేరువయ్యాడు కనుక, క్రైస్తవులు సేవిస్తున్న దేవుడు దయ మరియు కృప కలిగిన దేవుడని క్రైస్తవులకు పేతురు జ్ఞాపకం చేసెను. పేతురు తన ప్రారంభ వచనాలలో తన పత్రిక చదువువారికి మీరు ఎన్నికైనవారని నమ్మిక కలిగించెను; "క్రీస్తు నందు తన నిత్య మహిమకు" పిలువబడిన ప్రత్యేకమైన ప్రజలని చివర్లో వారి మనస్సులకు జ్ఞాపకం చేయుట తగినది (1:6). ఎందుకంటే, త్వరలో ప్రభువు తిరిగివచ్చును. ఆ సమయంలో నిస్సహాయత మరియు బలహీనతలు, బలముచేత మ్రింగివేయబడును. దేవుడు వారిని బలవంతులుగా మరియు దృఢమైన వారిగా చేసి వారిని పునరుద్ధరించును.

### ముగింపు హెచ్చరికలు (5:12-14)

వాడుక చొప్పున, పేతురు తానున్న సంఘము నుండి, ఆయన పత్రిక చదువు వారికి శుభములను పంపెను. ఈ విషయంలో ముగింపు శుభవచనాలు ఈ పత్రికలో ఒక వివాదాస్పదమైనవి. పదబంధం యిక్కడ నిగూఢం, దానిని KJV (italics)లో నొక్కి చెప్పింది. ఈ విధంగా చెప్పబడింది: "బబులోనులో మీవలె ఎన్నికైన ఆమెయు [స్త్రీ లింగము ఉపయోగించబడింది, సాధారణ సర్వనామము కాదు]... మీకు వందనములు చెప్పుచున్నారు." గ్రీకులో తర్జుమా చేయబడిన పదమైన "సంఘము" స్త్రీ లింగ నామవాచకము. భాషాంతరాలు సాధారణంగా అది పేతురు బబులోను సంఘమును ఉద్దేశించాడని సూచిస్తున్నాయి. మనము బబులోను రోమ్‌కు చిహ్నముగా చెప్పబడినది అని యింతకు ముందుగానే మనకు తెలియును. క్రొత్త నిబంధనకు వెలుపల యూదా రచనలలో మరియు ప్రకటన గ్రంథములో (ఉదాహరణ: 18:9, 10) బబులోను "భూమిపై రాజులను" పరిపాలించి "ఒక గొప్ప పట్టణము."

పేతురు ముగింపు వందన వచనాలలో మార్కు కూడ చేరెను. పేతురు యొక్క అధికారము వెనుక మార్కు సువార్త ఉండెనని ప్రాచీన ఆచారము తెలియచెప్పెను. అపొస్తలుని జీవిత కాలచివరి భాగాన పేతురుతో కూడ మార్కు రోమాలో ఉండుట ఆసక్తికరమైన విషయం. మార్కును గూర్చిన చివరి మాటలు మనము అపొస్తలుల కార్యములు 15:39నందు చూడగలము. ఏమైనప్పటికి, రోమ్‌కు వచ్చునప్పుడు మార్కును వెంటబెట్టుకొని రమ్మని పౌలు

తిమోతికి చెప్పెను (2 తిమోతి 4:11). యిదియే 1 పేతురు పత్రికకు ముందుగా 2 తిమోతి వ్రాయబడిందనడానికి సూచన.

## ముగింపు

1 పేతురు చిన్న పత్రిక అయినప్పటికి అది గొప్ప విషయాలను మరియు బోధను కలిగియుంది. మనము రెండు ప్రశ్నలను మన ముందుంచ ప్రయత్నించుచున్నాము: (1) పేతురు తన పత్రిక తొలి చదువరులకు ఏమి చెప్ప ఉద్దేశించెను? మరియు (2) ఈ సమకాలిక ప్రపంచములోని సంఘమునకు ఆయన మాటల నుండి మనము చేసే అన్వయం ఏమిటి?

మూడు ఆలోచనలు ఈ పత్రికలో పునరావృత్రీ అవుతున్నాయి: (1) పేతురు పత్రిక యొక్క తొలి చదువరులు క్రీస్తు నామమును ధరించినందుకు హింసించబడిరి. శ్రమలు అనునవి పూర్వం ఎంతో దూరములో లేవుకానీ, అవి ప్రత్యక్షంగా 1:6, 7; 3:13–17; 4:12–19; మరియు 5:9, 10లలో వివరించబడినవి. (2) క్రీస్తు త్వరలో రానున్నాడు గనుక శ్రమలను కొంత కాలము సహించవచ్చును. క్రైస్తవులు తమ జీవితములను నిరీక్షణతో జీవించిరి. (3) క్రైస్తవులు పరిశుద్ధ జీవితమును జీవించవలసినవారైయున్నారు. దేవుడు ఉద్దేశించినట్టు మనము లోకములో బలమైన ప్రభావమును కనపరచుటకు ధైర్యమును మరియు బలమును పొందగలుగుటకు 1 పేతురు పత్రికలోని పాఠములను ఆధునిక సంఘము నేర్చుకొనవలసినవై ఉన్నాయి.